క్లుప్తంగా

సామూహిక వ్రత పూజలు



బెల్లంకొండ: మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం కేతవరం వజ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మంగళవారం సామూహిక వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. కార్తిక మాస కృష్ణపక్షం ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలను ఆలయంలో ఏర్పాటు చేసినట్లు ఈవో వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. అర్చకులు ప్రసన్నకుమారాచార్యులు పూజలు చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పాశం నరసింహారెడ్డి, సభ్యుడు ఈమని వెంకటరెడ్డి పాల్గొన్నారు.

30 సీసీ కెమెరాలతో నిఘా

క్రోసూరు: మండలంలో పోలీసు స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ కె.నాగేంద్రరావు మంగళవారం తెలిపారు. మండల కేంద్రం, గాదెవారి పాలెం, నాగవరం, దొడ్లేరుతో పాటు పలు గ్రామాల్లో ఇప్పటికీ 30 కెమారాలు అమర్చినట్లు చెప్పారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు పరిరక్షణకు నిఘా నేత్రాలు ఉపయోగపడతాయని ఎస్ఐ పేర్కొన్నారు.

వైభవంగా జ్యోతిర్లింగ దీపోత్సవం



అచ్చంపేట: మండలంలోని చల్లగరిగలో వేంచేసిన కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి జ్యోతిర్లింగ దీపోత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం పూజలు చేశారు. అర్చక స్వాములు రెంటాల సత్యనారాయణ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చెన్నై నుంచి ఏకాంబర శర్మ, నందకుమార్ కుటుంబ సమేతంగా వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవరశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు



సత్తెనపల్లి: భూసార పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర పోషక యాజమాన్యం ద్వారా సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏరీస్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రదీప్ సుబ్రహ్మణ్యం అన్నారు. కట్టమూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన సదస్సు, క్షేత్రస్థాయి ప్రదర్శనలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుతం నేల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, సాగు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఎస్ఎం ఎన్వీ రత్తయ్య, ఆర్ఎస్ఎం ఎన్వీ మాధవ్, సీనియర్ మేనేజర్‌లు పి.వెంకటేశ్వరరావు, బి.సుందరరాజు, జూనియర్ మేనేజర్ ప్రవీణ్, కంపెనీ ప్రతినిధులు, ఎరువుల దుకాణ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

అంతరం లేని పత్తి సాగుతో అధిక దిగుబడి

కృషి విజ్ఞానకేంద్రం ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ రమేష్



అచ్చంపేట: మొక్కలకు మధ్య అంతరం లేకుండా పత్తి సాగు చేస్తే ముందుగా పంట చేతికందుతుందని కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ పేర్కొన్నారు. రైతు క్షేత్ర దినోత్సవం సందర్భంగా.. పెదపాలెంలో మంగళవారం పత్తి రైతు డి.వెంకటేశ్వర్లు పొలంలో పంట పరిశీలన చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ.. దగ్గర దగ్గరగా పత్తి మొక్కలు సాగు చేయడం వల్ల వెంకటేశ్వర్లు ఎకరా విస్తీర్ణంలో ఇప్పటికి 10 క్వింటాళ్ల పత్తి తీసినట్లు చెప్పారు. మరో 5 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు.

మొక్కలు ఎక్కువ ఎత్తు పెరగకుండా చమత్కార్ మందును రెండు సార్లు మొక్క పూర్తిగా తడిచే వరకు పిచికారి చేయాలన్నారు. దీనివల్ల కాయలన్ని ఒకేసారి పగిలి పత్తి తీసుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. మండల వ్యవసాయాధికారి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్తి తీత పనులు పూర్తయిన రైతులు రెండవ పంటగా మొక్క జొన్న లేక మినుము సాగుచేసుకుంటే కొలు వ్యయం కలిసొస్తుందన్నారు. శాస్త్రవేత డాక్టర్ టి.వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది భవ్యశ్రీ, భువనేశ్వరి, వెంకటేశ్వర్లు నాయక్, మాన్యనాయక్ రైతులు పాల్గొన్నారు.

కొళాయి ధార ఎప్పుడో..!

- స్తబ్ధుగా జల జీవన్ మిషన్ పనులు
- 20 గ్రామాలకు రూ.15.36 కోట్లు మంజూరు
- 12 గ్రామాలకు కృష్ణా జలాలు
- 8 గ్రామాలకు బోరు నీటి సరఫరా చేసేలా ప్రణాళిక
- గత ప్రభుత్వంలో జోరుగా పనులు
- ప్రస్తుతం 60 శాతం మాత్రమే పూర్తి
- గడువు 2025 వరకు పొడిగింపు



ఎనిమిది గ్రామాలకు సాగర్‌జలాలు సరఫరా చేసే క్రోసూరు సబ్‌మిషన్ ట్యాంకు, పెరికపాడు ఓవర్‌హెడ్ ట్యాంకు(ఇన్ సెట్

క్రోసూరు: గ్రామీణ ప్రజలు సురక్షిత తాగునీటి కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించే.. కేంద్ర ప్రభుత్వ జల జీవన్ మిషన్ ఎప్పటికి పూర్తవుతోందో తెలియని పరిస్థితి. 2020లో మొదలైన ఈ పథకాన్ని 2024కి పూర్తి చేయాల్సి ఉండగా.. 2025 వరకు గడువు పెంచినట్లు అధికారులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కృషి ఫలితంగా మండలంలోని 20 గ్రామాలను ఎంపిక చేసి, నిధులు మంజూరు చేయడం జరిగింది.

ప్రస్తుతం ఇలా..

జల జీవన్ మిషన్‌లో భాగంగా కొన్ని గ్రామాల్లో పైపు లైనులు పూర్తి చేశారు. క్రోసూరులోని చెంచు కాలనీ, బీసీ కాలనీలకు మాత్రం నీటిని సరఫరా చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. ఇళ్లకు ట్యాప్‌లు ఇవ్వాల్సి ఉంది. పనులు త్వరగా పూర్తి చేసేందుకు 20 గ్రామాలను రెండు ప్యాకేజీలుగా అప్పగించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జునరావు తెలిపారు.

12 గ్రామాలకు కృష్ణా జలాలు

మండలంలోని క్రోసూరు, దొడ్లేరు, అనంతవరం, దొడ్లేరు, గాదెవారిపాలెం, గుడిపాడు, గరికపాడు, ఊటుకూరు, విప్పర్ల, బయ్యవరం, అందుకూరు, బాలెమర్రు, గ్రామాలకు.. అచ్చంపేట మండలంలోని కస్తల, అంబడిపూడి గ్రామాల వద్ద కృష్ణానది నీటిని పైపు లైన్ల సహకారంతో సరఫరా చేసేలా పథకం ఏర్పాటు చేసారు. సాగర్ నీళ్లు అందుతాయని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్త పరుస్తున్నారు. మిగతా 8 గ్రామాలకు పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ల ద్వారా నీరు అందిస్తారు.



పైపులైన్ల కోసం తీసిన గుంత

పనులు జరుగుతున్నాయి

జేజేఎం కింద పనులు జరుగుతున్నాయి. మరో ఆరు నెలల్లో పూర్తి చేస్తాం. దొడ్లేరు గ్రామంలో 2,500 ఇళ్లకు గాను 2 వేల ఇళ్లకు ట్యాప్‌లు ఇచ్చాం.

– యు.మల్లికార్జునరావు, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

క్యాన్ వాటర్ కొనుగోలు చేస్తున్నాం



గతంలో మాకు గరికపాడు చెరువు ద్వారా సాగర్ జలాలు వచ్చేవి. రోడ్డు పనులతో పైపు లైన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. జల జీవన్ మిషన్ ద్వారా బోరు నీళ్లు సరఫరా చేసినా.. అవి జవ్వలుగా ఉంటాయి. మళ్లీ నీళ్లు కొనుక్కోవాల్సిందే.

– అత్తోట అప్పారావు, 88త్యాళ్లూరు.

నీటి సరఫరా ఆశిస్తున్నాం



మా గ్రామానికి తాగునీటి సరఫరాకు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించారు. పైపు లైన్లు పూర్తి చేయాల్సి ఉంది. దీంతో తాగునీరు ఇళ్లకు సరఫరా అవుతాయని ఆశిస్తున్నాను.

– సిద్దెల దిలీప్, పెరికపాడు

20 గ్రామాలకు రూ.15.36 కోట్లు

అనంతవరం రూ.175.90 లక్షలు, బాలెమర్రు రూ.33.90 లక్షలు, బయ్యవరం రూ.116.70లక్షలు, పారుపల్లి రూ.24.60లక్షలు, పీసపాడు రూ.62.40లక్షలు, పెరికపాడు రూ.77.10లక్షలు, గుడిపాడు రూ.37.10, ఉయ్యందన రూ.46.90లక్షలు, ఎర్రబాలెం రూ.90.00 లక్షలు, గరికపాడు రూ.38.75 లక్షలు, గాదెవారిపాలెం రూ.27.00 లక్షలు, హసనాబాద్ రూ.90.25 లక్షలు, క్రోసూరు రూ. 149.75 లక్షలు, నాగవరం రూ.60.00 లక్షలు, ఊటుకూరు రూ.90.45 లక్షలు, విప్పర్ల రూ.30.00 లక్షలు, 88త్యాళ్లూరు 72.76 లక్షలు, అందుకూరు 75.76 లక్షలు, ఆవులవారిపాలెం 43.40 లక్షలు, దొడ్లేరు రూ.254.15 లక్షలు మొత్తం రూ.1536.86 లక్షల నిధులు మంజూరయ్యాయి.

ఉపాధి పనులతో అభివృద్ధికి బాటలు

డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి



నకరికల్లు: ఉపాధి హామీ పనులు సమర్థంగా చేపట్టి అభివృద్ధికి బాటలు వేయాలని డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి అన్నారు. మండలంలోని దేచవరం గ్రామంలోని మానస సరోవర్ చెరువును మంగళవారం పరిశీలించారు. రాజ్యాంగ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మండలంలో చేపట్టాల్సిన ఉపాధిహామీ పనులపై సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. ఏపీడీ వెంకటనారాయణ, ఎంపీడీఓ జి.కాశయ్య, ఏపీఓ సుందరరావు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో ఏకాదశి పూజలు



అచ్చంపేట: స్థానిక హరిహర క్షేత్రంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం కార్తిక పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, బిల్వపత్ర పూజలు నిర్వహించారు. భక్తులు ధ్వజ స్తంభ వద్ద దీపాలు వెలిగించి, తమ భక్తిని చాటుకున్నారు.

భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

సత్తెనపల్లి: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మంగళవారం సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రజా ప్రతినిధుల కార్యాలయాల్లో రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ విశిష్టతను కలిగి ఉండి, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని వక్తలు సూచించారు. రాజ్యంగ పీఠిక చదివి వినిపించి, రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు.

■ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండెం బాబురావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్ సత్తెనపల్లి పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి, తాలూకా సెంటర్‌లోని విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ నాయకులు అచ్యుత శివప్రసాద్, దావులూరి కోటేశ్వరరావు, యాసారపు బాబు, తుమ్మల వెంకటేశ్వరరావు, దారా ఏడుకొండలు, పాల్, చంటి, కృపారావు, ప్రసాద్, ప్రసాద్ బాబు, ప్రభాకరరావు, రాజు, పద్మారావు, జాన్, పాల్‌కుమార్, చెంచిరెడ్డి ఉన్నారు.

■ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్ట అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్, రఘురాంనగర్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేద కళాశాలలో అకాడమీ డైరెక్టర్ సూర్య ప్రకాష్, కో–ఆర్డినేటర్ మే డే వెంకటరమణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్, ట్రైనింగ్ సెంటర్‌లో హెల్ప్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్కిల్ హబ్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌చార్జ్ రామకృష్ణారెడ్డి, స్కిల్ హబ్ ట్రైనింగ్ సెంటర్ ట్రైనర్ షేక్ మీరాబి, టీచర్ మస్తాన్ ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపల్ రమేష్, కాలేజీ ట్రైనర్ రిహానా ఉన్నారు.

■ సత్తెనపల్లి: అంబేడ్కర్ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు దావులూరు కోటేశ్వరరావు క్రిస్టియన్ పేటలోని అంబేడ్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సంఘాల నాయకులు కూచిపూడి జాన్‌బాబు, కోడిరెక్క దేవదాస్, మాలే కిరణ్‌కుమార్, ఎమ్. మహేష్, కాటుమాల ప్రభాకర్, కొణతం చంటి, కాటుమాల కుమార్, గొట్టిముక్కల కిరణ్, తదితరులు ఉన్నారు.

■ పెదకూరపాడు: తహసీల్దార్ దానియల్ స్థానిక అభినందన కళాశాలలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓ ఈకల ప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపల్ రమేష్, జన చైతన్య సమితి కార్యదర్శులు అన్నవరపు స్టాలిన్ బాబు, తుళ్లూరు సాంబశివరావు, కో–ఆర్డినేటర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. రాజ్యాంగం ప్రాధాన్యం, అంబేడ్కర్ ఆశయాలపై అవగాహన కల్పిస్తూ చేపట్టిన పాదయాత్రను ప్రిన్సిపల్ రమేష్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

■ బెల్లంకొండ: భారత రాజ్యాంగా విశిష్టతను విద్యార్థులకు వివరించాలని ఎంఈవో బాల సుందరరావు అన్నారు. కేజీబీవీలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాపాయపాలెం, వెంకటాయపాలెం పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. కజీబీవీ ప్రిన్సిపల్ ఉషారాణి, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం సీతామహాలక్ష్మీ, హెచ్‌ఎం బలరాం నాయక్, నాగలక్ష్మీ, అరుణ కుమారి, అల్లాభి, స్వాతి, ఫర్జానా పాల్గొన్నారు.

■ ముప్పాళ్ళ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి తహసీల్దార్ ఎం.భవానిశంకర్ నివాళులర్పించారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. డీటీ సీహెచ్ లక్ష్మీప్రసాదు, ప్రధానోపాధ్యాయురాలు కె.నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ అచ్చంపేట: జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు చిల్కా చంద్రయ్య స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఎంపీపీ గంగసాని బాబు, సీనియర్ నాయకులు నెల్లూరి చంద్రబాబు, అచ్చంపేట సర్పంచ్ షేక్ జాని, కంభాల వీరబాబు, చింతపల్లి మాజీ సర్పంచ్ ఇస్సాకు, మైనారిటీ నాయకులు షేక్ బీరువాల జాని, కమల్‌సైదా, పూల వెంకటేశ్వర్లు, సందెపోగు పున్నారావు, షేక్ నాగులు పాల్గొన్నారు.

■ అచ్చంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఏపీఎం నాగశ్రీనివాస్, కార్యాలయ సూపరింటెండెంట్ అంబటి రమేష్ పాల్గొన్నారు.

■ క్రోసూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, ఎంపీటీసీ వేణుగోపాల్‌రెడ్డి, షేక్ మస్తాన్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కేజీబీవీలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు గార్లపాటిదాసు రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ ఇందిరా ప్రియదర్శి ఉన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బి.మహేష్‌బాబు, ఈవోపీఆర్డీ జి.శ్రీనివాసరావు, కార్యదర్శులు, అధికారులు, అలాగే శ్యాంసన్ మిత్రమండలి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. శిఖాశ్యాంసన్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

■ పెదకూరపాడు: ఎంఈవో టి.సత్యనారాయణ స్థానిక జెడ్పీ హైస్కూలులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. హెచ్ఎం కె.వి రమణ పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. లగడపాడు ఎంపీపీ పాఠశాలలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు బ్రాంచి మేనేజర్ గంగాధర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంఎల్‌సీ లక్ష్మణరావు రచించిన బాలల కోసం రాజ్యాంగ అనే పుస్తక ప్రతులను విద్యార్థులకు అందజేశారు. చింతపల్లి సత్యం, హెచ్ఎం వర లక్ష్మి పాల్గొన్నారు.

■ అమరావతి: స్థానిక సత్తెనపల్లి రోడ్డు సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. నాయకులు అలా లక్ష్మీనారాయణ, చిలకా సాంబయ్య, షేక్ హష్మీ, నాయుడు రాంబాబు, వెంపా వాసు, షేక్ ఆదాం, అలపాటి వీరయ్య, తోకల సూరిబాబు, దారా ప్రసాద్, ఏడుకొండలు, కోటయ్య పాల్గొన్నారు.

■ రాజుపాలెం: ఎంపీడీవో జీవీ సత్యనారాయణ కొండమోడులోని కళాశాలలో దళిత బహుజన ఏరియా కో–ఆర్డినేటర్ గడ్డినర్తి కోటిరత్నం, ఎంఈవో మల్లికార్జునశర్మ కలిసి అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ వేనియ లక్ష్మీ, డైరెక్టర్ ఎం.సురేష్‌కుమార్, లెక్చరర్స్ కె.రాము, ఎంఎస్ఆర్ మూర్తి, బి.ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, వ్యవసాయ ఏడీఏ హనుమంతరావు, ఏవో వెంకల నర్సయ్య, టీడీపీ మండల కన్వీనర్ పెద్దిరాజు అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ప్రతిజ్ఞ నిర్వహించారు. వైస్ ఎంపీపీ హరి సూరమ్మనాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎంపీడీవో జీవీ సత్యనారాయణ తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈవోపీఆర్డీ ముక్కంటి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులు



అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళ్ళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నివాళి



మాట్లాడుతున్న పెదకూరపాడు తహసీల్దారు డానియల్



అంబేడ్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నివాళి



రాజ్యంగ ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఈవో బాల సందరరావు, ఉపాధ్యాయులు



అంబేడ్కర్ నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు



అంబేడ్కర్ విగ్రహానికి క్రోసూరు వైఎస్సార్ సీపీ నాయకుల నివాళి



ప్రతిజ్ఞ చేస్తున్న ముప్పాళ్ల తహసీల్దార్ భవానిశంకర్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



అంబేడ్కర్ చిత్రపటానికి ఎంఈవో, ఉపాధ్యాయుల నివాళి

రైతులకు సస్యరక్షణ సూచనలు

రాజుపాలెం: పొలం పిలుస్తోంది కార్యక్రమం అన్ని మండలాల్లో మంగళవారం జరిగింది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి పంటలను సందర్శించారు. పంటలను పరిశీలించి, తెగుళ్ల నివారణ, సస్య రక్షణకు రైతులకు పలు సూచనలు చేశారు.

- ఏడీఏ హనుమంతరావు రాజుపాలెం మండలంలోని రెడ్డిగూడెంలో మొక్కజొన్న పంటను సందర్శించారు. కత్తెర పురుగు ఆనవాళ్లను గుర్తించి, నివారణ చర్యలను రైతులకు తెలిపారు. ఎకరానికి లీటరు వేప నూనె లేదా వేప గింజల కషాయాన్ని పిచికారీ చేయాలని తెలిపారు. లింగాకార్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, వ్యవసాయ సహాయకులు రమేష్, రైతులు పాల్గొన్నారు.
- బెల్లంకొండ: మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య నందిరాజుపాలెం, న్యూ చిట్యాల గ్రామాల్లో మొక్కజొన్న, పత్తి, వరి పంట పొలాలను సందర్శించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు, పత్తిలో గులాబీరంగు పురుగు నివారణ చర్యలు సూచించారు. ఏఏలు అయ్యప్ప, ఆశాబి ఉన్నారు.
- నకరికల్లు: ఏ–గ్రేడ్ రకం వరి క్వింటాకు రూ.2,320లు, 75 కేజీలకు రూ 1,740 మద్దతు ధర ప్రభుత్వ ప్రకటించినట్లు మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు తెలిపారు. గుండ్లపల్లి, బాలాజీనర్ తండా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోత దశలో ఉందని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కంబైన్డ్ హార్వెస్టర్‌తో వరి పంట కోత కోయడం శ్రేయస్కరమన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి ఎం.ప్రసన్నకుమార్, వీఏఏలు ఎం.సంధ్యారాణి, రైతులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.
- అమరావతి: మండల పరిధిలోని ధరణికోట, అమరావతి గ్రామాల్లో ఏట అహ్మద్ మినుము పంటను సందర్శించారు. మచ్చల పురుగు నివారణ చర్యలు వివరించారు. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రెడ్డిగూడెంలో సూచనలిస్తున్న ఏడీఏ హనుమంతరావు

ఆశ్రమ విద్యా సంస్థలపై తప్పుడు ప్రచారం తగదు

సత్తెనపల్లి: ఆశ్రమ విద్యా సంస్థలపై తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నామని శ్రీ సనారీ వీర బ్రహ్మేంద్ర ఆశ్రమ వంశ పారంపర్య ధర్మకర్త, మాతాధిపతి చింతాడ లలితాంబ మాతాజీ అన్నారు. పట్టణంలోని ఆశ్రమంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. బంధువుగా చెప్పుకొంటున్న కట్టమూరి విజయ వెంకట లక్ష్మీనరసింహారావు కొందరు వ్యక్తులకు ఆశ్రమ స్థలంలో కొంత భాగాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడన్నారు. దానిని కొనుగోలు చేశామని చెబుతున్నవారు.. ఆశ్రమం ఆ నష్టం భరించాలని పలు విధాలుగా ఆశ్రమ బాధ్యులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు రిజిస్ట్రార్‌ను ఆదేశించారన్నారు. దీనిపై సబ్ రిజిస్ట్రార్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారని చెప్పారు. రాజీకి రాకపోవటంతో ఆశ్రమంపై, విద్యా సంస్థలపై కొందరితో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నమ్మన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సైదా నాయక్ మాట్లాడుతూ విద్యా సంస్థలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఆశ్రమం ఆస్తులు, విద్యా సంస్థపై తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచన మేరకు ఆశ్రమ ఆస్తులపై సర్వేకు దరఖాస్తు చేశామన్నారు. ఆశ్రమానికి దాతలు విరాళమిచ్చిన స్థలం అన్యాక్రాంతం కాకుండా చూస్తామన్నారు.



మాట్లాడుతున్న చింతాడ లలితాంబ మాతాజీ

క్రీస్తును ఆహ్వానిస్తూ ప్రార్థనలు

క్రోసూరు: మండల కేంద్రంలోని ఏఈఎల్‌సీ చర్చి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి వరకు క్రిస్మస్ కాలాన్ని ఆహ్వానిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఫాస్టర్ రెవ డాక్టర్ ఎం.సుందరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పాస్టర్ మాట్లాడుతూ ఏసు ప్రభువు లోక రక్షకుడిగా జన్మించాడని, ఆయన జననం లోకానికి గొప్ప వెలుగును ప్రసాదించిందన్నారు. విశ్వాసులందరూ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ ప్రధాన సెంటర్‌లో నక్షత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డెలిగేట్స్, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. సండే స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక నృత్యాలు అలరించాయి. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

